## సరిహద్దుల వైపు కదులుతున్న పాక్

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక




సూర్యాపేట | ఆదివారం | 05-010-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:205 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా

- ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- పోటీకి అనర్హుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో ఎవరు నిలబడొచ్చు, ఎవరు నిలబడకూడదనే దానిపై ఈసీ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం, ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియను నవంబర్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల పరిశీలన నాటికి అభ్యర్థికి కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలి. అంతేకాకుండా, వారు పోటీ చేస్తున్న వార్డు లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా నమోదై ఉండటం తప్పనిసరి. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

### టిమ్స్ ఆసుపత్రి పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున

# ఉద్యమిస్తాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

- బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఈపాటికే టిమ్స్ పూర్తయ్యేది.
- ఆర్నెళ్లలోపు టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాలు పూర్తి చేయాలి.
- నత్తనడకన టిమ్స్ నిర్మాణ పనులు
- తంలో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారు
- రాజకీయాలు పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలి
- రేవంత్ రెడ్డి సర్కార్ లో ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు బకాయిలు పెట్టారు



హైదరాబాద్,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

కొత్తపేట టిమ్స్ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... గతంలో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని తెలిపారు. టిమ్స్ నిర్మాణ పనులను రేవంత్ రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఈపాటికే టిమ్స్ పూర్తయ్యేదని హరీశ్ రావు సూచించారు. రాజకీయాలు పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్నికోరారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు బకాయిలు పెట్టారని చెప్పారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో రేవంత్‌రెడ్డిఉన్నారనివిమర్శించారుఆర్నెళ్లల ోపు టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్నెళ్లలోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



### విండీస్‌పై టీమిండియా

## ఘన విజయం

- ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన శుభ్‌మన్ గిల్ సేన
- మూడు రోజే ముగిసిన అహ్మదాబాద్ టెస్ట్
- భారత్ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, జడేజాల సెంచరీలు

న్యూఢిల్లీ,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌ను రెండున్నర రోజుల్లోనే ముగించి, ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన శుభ్‌మన్ గిల్ సేన.. కరేబియన్ జట్టును ఏ దశలోనూ కోలుకోనీయలేదు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బౌలింగ్ చేసిన భారత్, అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది.




### భారతీయ ఉద్యోగులను తొలగించిన

## అమెరికన్ కంపెనీ

- మూడే నిమిషాల వీడియో కాల్‌లో ఉద్యోగాల తొలగింపు
- అమెరికన్ కంపెనీ తీరుపై రెడిట్‌లో భారత టెకీ ఆవేదన
- ప్రశ్నలు అడిగే అవకాశం ఇవ్వకుండానే కాల్ కట్

అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

కేవలం మూడు నిమిషాల వీడియో కాల్.. ఎన్నో ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికింది. కనీసం ప్రశ్న అడిగే అవకాశం కూడా ఇవ్వకుండా, మాట్లాడేందుకు వీల్లేకుండా మైకులు, కెమెరాలు ఆఫ్ చేసి ఉద్యోగంలో నుంచి తొలగించారు. ఓ అమెరికన్ కంపెనీ అనుసరించిన ఈ అమానవీయ విధానంపై ఓ భారత టెకీ రెడిట్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

### 2027 పుష్కరాలకు ముందే పోలవరం

## పూర్తి చేయాలి

- పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు ముందే ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. శుక్రవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

### పీవోకేలో పాకిస్థాన్

## దారుణం

పీవోకేలో పాకిస్థాన్ భయంకర మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న భారత్

న్యూఢిల్లీ,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో పాకిస్థాన్ అణిచివేత విధానంపై భారత ప్రభుత్వం తొలిసారిగా స్పందించింది. పీవోకేలో నెలకొన్న అశాంతి, నిరసనల నేపథ్యంలో, ఆ ప్రాంతంలో పాకిస్థాన్ భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని, ఆ దేశాన్ని జవాబుదారీగా చేయాలని భారతదేశం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

### గాజా శాంతి యత్నాల్లో

## పురోగతి

ట్రంప్‌ను ప్రశంసించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)



గాజాలో శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రశంసించారు. గాజాలో శాంతి స్థాపన దిశగా కీలక పురోగతి కనిపిస్తోందని, ఇందుకు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలోని కొన్ని కీలక షరతులకు పాలస్తీనా సాయుధ సంస్థ హమాస్ అంగీకారం తెలిపింది.



### 'కోల్డ్రిఫ్' దగ్గు మందు అమ్మకాలపై

## తమిళనాడు ప్రభుత్వ నిషేధం

- మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో 11 మంది చిన్నారుల మృతి
- చెన్నై కంపెనీలో తనిఖీలు, ఉత్పత్తిని నిలిపివేసిన అధికారులు

అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 11 మంది చిన్నారుల మృతికి కారణమైందన్న తీవ్ర అనుమానాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం 'కోల్డ్రిఫ్' అనే దగ్గు మందుపై ఉక్కుపాదం మోపింది. చెన్నైకి చెందిన ఓ ఫార్మా కంపెనీ తయారుచేస్తున్న ఈ సిరప్ అమ్మకాలను తక్షణమే నిలిపివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

## దసరా ధూమ్ ధామ్

- తెలంగాణలో మూడ్రోజుల్లో రూ. 697 కోట్లు తాగేశారు
- తెలంగాణలో ఏరులై పారిన మద్యం
- గాంధీ జయంతి నేపథ్యంలో ముందే కొనుగోళ్లు
- సెప్టెంబర్ నెలలో మొత్తం అమ్మకాలు రూ.3,048 కోట్లకు చేరిక



హైదరాబాద్,అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం విక్రయాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పండగకు తోడు గాంధీ జయంతి కారణంగా దుకాణాలకు సెలవు ప్రకటించడంతో, మందుబాబులు ముందుగానే భారీగా కొనుగోళ్లు చేపట్టారు. ఫలితంగా కేవలం మూడు రోజుల్లోనే దాదాపు రూ. 700 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 1 వరకు రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అనూహ్యంగా పెరిగాయి. సెప్టెంబర్ 29న రూ. 278 కోట్లు, 30వ తేదీన రూ. 333 కోట్ల అమ్మకాలు జరిగాయి.

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపు

- ట్రంప్ హెచ్-1బీ వీసా విధానంపై అమెరికాలో న్యాయపోరాటం మొదలు
- లక్ష డాలర్ల ఫీజును సవాల్ చేస్తూ కోర్టులో వ్యాజ్యం దాఖలు
- అధ్యక్షుడి నిర్ణయం చట్టవిరుద్ధమంటూ కార్మిక, విద్యా సంస్థల వాదన
- అమెరికన్లకే ఉద్యోగాలు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమన్న ట్రంప్ ప్రభుత్వం




అక్టోబర్04,(నిజం చెప్తుతాం)

అమెరికాలో హెచ్-1బీ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కఠిన నిబంధనలపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కొత్తగా హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసేవారిపై లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) భారీ ఫీజు విధించడాన్ని సవాలు చేస్తూ పలు కార్మిక సంఘాలు, విద్యావేత్తలు, మత సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ సర్కార్ నిర్ణయం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ కాలిఫోర్నియాలోని నార్తర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో దావా వేశాయి.

# కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగదారి పరమేశ్వర్



ఆలేరు అక్టోబర్ 4 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన గంగదారి పరమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భువనగిరిలో జరిగిన కుమ్మరి సంఘం సమావేశంలో ఈ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు గంగదారి పరమేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన కుమ్మరి బంధువులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.సమాజ అభివృద్ధి,ఐక్యత,విద్య,ఉపాధి అవకాశాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తానని,కుమ్మరి సమాజం అన్ని రంగాల్లో ఎదగడానికి కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.అలాగే కుమ్మరి సంఘం బలోపేతం కావడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి.సమాజంలో సాంకేతిక,ఆర్థిక,విద్యా రంగాలలో పురోగతి సాధించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడుకొండల వెంకటేష్,జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,కార్యదర్శులు దరిపెల్లి ప్రవీణ్ లకు పరమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సమావేశంలో పాల్గొన్న మండల,జిల్లా నాయకులు పరమేశ్వర్‌కు అభినందనలు తెలియజేశారు.

# చికిత్స పొందుతూ బాలింత మృతి

**-డాక్టర్ నిర్లక్ష్యం గర్భిణీ నిండు ప్రాణం బలి.**
**-మృతదేహంతో ఆస్పత్రి వద్ద ఆందోళన.**



డిండి అక్టోబర్ 04 నిజంచెపుతాం:డిండి మండల కేంద్రానికి చెందిన వీరటీ అంజనమ్మ (24 సం) భర్త ఆంజనేతులు శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..ఇద్దరు పిల్లలకు సుఖ ప్రసవం జరగడంతో మూడో ప్రసవంలో భాగంగా సెప్టెంబర్ 6న కల్వకుర్తి లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు రక్తం తక్కువగా ఉండటంతో వైద్యులు రక్తం ఎక్కించి అదే రోజు శస్త్ర చికిత్స చేయగా ఆడ శిశువు జన్మించింది. ప్రసవం తర్వాత రక్తస్రావం ఎక్కువ కావడంతో మెరుగైన వైద్యం కోసం అదే రోజు రాత్రి హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి సిఫారసు చేయడంతో అక్కడికి తరలించడం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ అంజనమ్మ మరణించడం జరిగింది. వైద్యం వికటించడంతోనే మరణించిందని కుటుంబ సభ్యులు బంధువులు, గ్రామస్తులు కల్వకుర్తిలోని ఆసుపత్రి ఎదుటకు చేరుకున్నారు. ఆసుపత్రి ముఖ ద్వారం వద్ద బైఠాయించి బాలింత మృతి చెందడంతో ముగ్గురు పిల్లల భవిష్యత్తు ఏమిటని ?న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టం చేసిన సనే మీరా అంటూ నాలుగు గంటల పాటు ఆందోళన చేపట్టారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 4 (నిజం చెప్పుతాం) ఆత్మకూరు మండల కేంద్రంలో 1987,88 పూర్వ విద్యార్థుల పదోవ తరగతి బ్యాచ్ ఆత్మకూర్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పిఎస్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు అనంతరం చిన్నప్పటి జ్ఞాపకాలుగుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయ పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బల ఇంద్రారెడ్డి,ఏనుగు కరుణాకర్ రెడ్డి,బుర్ర యాదగిరి,తుమ్మల సత్తిరెడ్డి,నాగం సత్తిరెడ్డి బాలకృష్ణ,తవుటి కుసున కుమారి విజయనిర్మల,కొండల్ లావు చిన్నం స్వామి,తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి



ఆలేరు అక్టోబర్ 4 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నాడు ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.వర్షాకాలం 2025-26 సీజన్‌లో ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ వచ్చే వారం లేదా పది రోజుల్లో మండలంలోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని అన్నారు.అందుకు పిఏసిఎస్,ఐకెపి నిర్వాహకులు ముందుగానే సిద్ధంగా ఉండాలని,కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన మెటీరియల్,రిజిస్టర్లు సమయానికి సిద్ధం చేయాలి అని సూచించారు.ఈ సమావేశంలో ఏపీఎం సత్యనారాయణ,పిఎసిఎస్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి,గిర్ధవార్లు పూర్ణచంద్రరావు,భద్రయ్య,సెంటర్ ఇన్చార్జీలు,జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



రామగుండం అక్టోబర్ 4, (నిజం న్యూస్) అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజులు శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ రెడ్డి,నూకరాజు కు శుభాకాంక్షలు తెలిపి,క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక,రానున్న పరిషత్ మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.వారితో పాటుగా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దె వెంకటేష్ గౌడ్,కాంపెల్లి సంతోష్ లతో పాటు,కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు,మారెల్లి రాజిరెడ్డి మరియు తదితర నాయకులున్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ వేడుకలు





జడ్చర్ల అక్టోబర్ 3 (నిజం చెపుతాం) శనివారం 4వ వార్డులోని సాయి మందిర్ దేవాలయంలోలి పేద మహిళలకు, సాయి భక్తుల ఆధ్వర్యంలో చీరలు పంపిణి చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ కొనేటి పుష్పలత నర్సిములు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ రామకృష్ణ,నర్సిములు, రమాకాంత్, శారదా, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు



రామగుండం అక్టోబర్ 4,( నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ని రామగుండం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. కలుసుకుని, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో సుమారు..22 సార్లు గొంతు వినిపించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసి,కాంట్రాక్ట్ కార్మికులకు అదనంగా రూ.500 బోనస్ మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు,ప్రభుత్వం వెంటనే స్పందించి,మొత్తం రూ.5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా..ఆ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారు.వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తాం అని తెలిపారు.

# నర్సంపేట స్టేడియం కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

**- క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**
**- డివైస్ఓ సత్యవాణి కృషి అభినందనీయం**
**- ప్రతిరోజు క్రీడా శిక్షణ పొంది ఉన్నత స్థానాలు సాధించాలని సూచన**



నర్సంపేటనియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 4 (నిజం న్యూస్):విజయదశమి పర్వదినం సందర్భంగా నర్సంపేట మినీ స్టేడియంలో ఘనంగా బజరంగీ మూర్తి పూజా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారిణి వరంగల్ టీవీఎల్ సత్యవాణి మేడం ఆదేశాల మేరకు, మినీ స్టేడియం నర్సంపేట ఇన్‌చార్జ్ కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎస్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేక పూజలో పాల్గొని, అనంతరం స్టేడియంలో ప్రతిరోజు శిక్షణ పొందుతున్న కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విజయదశమి అనేది చెడు పై మంచి గెలిచిన రోజు, అధర్మం పై ధర్మం గెలిచిన రోజు. విద్యార్థులు ప్రతిరోజూ క్రీడా శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. మీరు ప్రతిభావంతమైన క్రీడాకారులుగా మారి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను.క్రీడాకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డివైస్ఓ సత్యవాణి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. క్రీడలు మరియు క్రీడాకారుల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని తెలిపారు.కార్యక్రమంలో స్టేడియం నర్సంపేట కబడ్డీ క్రీడాకారులు పాల్గొని, ఉత్సాహంగా పూజా కార్యక్రమంలో భాగమయ్యారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



జడ్చర్ల:అక్టోబర్.04(నిజం చెపుతాం) దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయ బద్ధంగా గంగా ఒడికి సాగనంపారు. జడ్చర్ల టౌన్ గౌరీ శంకర్ కాలనీలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ' కాలనీవాసులు ఆటపాటలు, బతుకమ్మలతో అమ్మవారికి పూజలు చేస్తూరంగ రంగ వైభవంగా కాలనీలోశోభయాత్ర నిర్వహించారు అమ్మవారిని దుందుభి నదిలో నిమజ్జనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కని శెట్టి కిరణ్ కుమార్ ఎ. వినయ్ కుమార్ 'రాజు 'రమేష్ ' వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ముసా మహ్మద్ ఆధ్వర్యంలో మోత్యా, ఎర్రమట్టి, సీత్యా, రావూర్ గ్రామాల్లో డెంగ్యూ నివారణ కార్యక్రమాలు





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 4(నిజం న్యూస్) మోత్యా, ఎర్రమట్టి, సీత్యా, రావూర్ గ్రామాల్లో డెంగ్యూ నివారణ చర్యల కింద స్ప్రేయింగ్ కార్యక్రమాలు మరియు ఆరోగ్య విద్యా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో ఏఎన్ఎం జ్యోతి, ఆశా లావణ్య, ఎస్.యూ.ఓ. యాదయ్య మరియు హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ముసా మహ్మద్ ప్రధాన పాత్రధారులుగా వ్యవహరించారు.ప్రతి గ్రామంలో ఆరోగ్య అవగాహన, పరిసర పరిశుభ్రత, మరియు నిలిచే నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూ నివారణకు ప్రజలకు సూచనలు అందించబడ్డాయి.

# గని ప్రమాదాల్లో గాయపడ్డ కార్మికులను పరామర్శించిన సీతారామయ్య



రామగుండం అక్టోబర్ 4, (నిజం న్యూస్) సింగరేణి లో వివిధ ప్రాంతాల్లో జరిగిన గని ప్రమాదాల్లో గాయపడి హైదరాబాద్ కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పరామర్శించారు.సింగరేణి మందమర్రి ఏరియా కు చెందిన జె రవీందర్,ఆర్జీ టూ ఏరియా లోని ఓసిపి-3 మైన్ లో షావల్ ఆపరేటర్ ఎ.లక్ష్మీనారాయణ, భూపాలపల్లి ఏరియాలో కేటికే 6వ ఇంక్లైన్ లో గూడెల్లి మొండయ్య లు గని ప్రమాదాల్లో..తీవ్రంగా గాయపడిన వీరిని ఆయన పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యూనియన్ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.కాగా సీతారామయ్య వెంట డాక్టర్ బాల కోటయ్య ఉన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు

**-మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్.**

బయ్యారం:అక్టోబర్. 04.(నిజం చెపుతాం)తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు.మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.**



బయ్యారం:అక్టోబర్. 04.(నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కవ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

## శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం





**- స్వర్ణగిరిలో ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం.**
**- గజ వాహనంపై ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగిన శ్రీనివాసుడు.**
**- అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం.**
**- జల నారాయణుడికి నక్షత్ర మంగళహారతులు.**
**- సాయంత్రం శ్రీవారికి హనుమంత వాహన సేవ.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 04(నిజం చెపుతాం)ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఇక క్షేత్రంలో శనివారం రోజు స్వామివారి పవిత్రోత్సవాలలో భాగంగా రెండో రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామికి మణి మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది.అనంతరం శ్రీవారిని గజ వాహనంపై కొలువుదీర్చి ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు. ఉదయం 10:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించి శ్రీ స్వామి వారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు. భారత దేశంలోనే ఎక్కడ లేని జల నారాయణుడికి నక్షత్ర మంగళహారతులను సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.



## నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక సహాయం

**- పెండ్లికి పెద్దగా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 4(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత షేక్ జహంగీర్ కూతురు పెండ్లికి మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లోడి రాజేందర్ గౌడ్,అశోక్ రెడ్డి,దండు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపించండి

**- భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

వలిగొండ అక్టోబర్ 4 (నిజం చెపుతాం)వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గ్రూపు రాజకీయాలు చేయకుండా అందరూ ఒక్క తాటిపైకి వచ్చి కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పశువుల్లో ముద్ద చర్మవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి**

రాజపేట,అక్టోబర్ 4(నిజంచెపుతాం) రైతులు తమ పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండలంలో రేణికుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న గోశాలలోని ఆవులకు మరియు దూడలకు ఉచిత లంపి స్కిన్ (ముద్ద చర్మవ్యాధి) నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులైన లంపి స్కిన్ (ముద్ద చర్మవ్యాధి) పై రైతులకు అవగాహన కల్పించారు.మండలంలోని పాడి రైతులు ఆవులు, దూడలకు,ఎద్దులకు మరియు కోడెలకు ఈ టీకాలు ఇప్పించుకోవాలని సూచించారు.ఈ వ్యాధి 3 మసాల వయస్సు వున్న దూడలకు వస్తే తీవ్రమైన జ్వరం 105 ఫారెన్ హీట్, చర్మం మీద గట్టిపడిన ముద్దలు (నాడ్యూల్స్), మేత గాని, దాణ గాని తీసుకోదని పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని,లింఫనోడ్స్ వాపు, కాళ్ళ వాపు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది కె.రవి, అజయకుమార్ పాల్గొన్నారు.



## అంజనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన వెంకటేశ్వరరావు

డిండి, అక్టోబర్ 4 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ వీరటి అంజనమ్మ కుటుంబ సభ్యులను శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. అంజనమ్మ భౌతిక దేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిళ్ల సలయ్య పొలం లక్ష్మణ్, నూకం వెంకటేష్ ,ఎంఏ కలీం మూడవత్ భీముడు , అవుట మల్లేష్ వంగాల ప్రవీణ్ రెడ్డి, కృష్ణ , మూడవస్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమన్నారాయణ శ్రీ లహరి కృష్ణ "అమృత మంజరి - భాగం 2" నేడు ఆవిష్కరణ

సిద్దిపేట,అక్టోబర్ 5(నిజం చెపుతాం) మనుజ్యోతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీకృష్ణ యాదవ కమ్యూనిటీ హాల్, సిద్దిపేటలో ఆధ్యాత్మిక కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీమన్నారాయణ శ్రీ లహరి కృష్ణ గారి రచన "అమృత మంజరి %-% భాగం 2: తన ప్రేమగల చేతుల నైపుణ్యం" ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.తమిళనాడులోని తిరునల్వేలి జిల్లాలో ఉన్న మానుజ్యోతి ఆశ్రమం భారత్‌దేశం అంతటా "ఒకే దేవుడు – ఒకే దేశం" అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తోంది. సామాజిక సమైక్యతను లక్ష్యంగా పెట్టుకుని వేదాలు, భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటి ధార్మిక గ్రంథాలన్నీ ఒకే భగవంతుని సందేశాలను అందిస్తున్నాయని ఆశ్రమ నిర్వాహకులు వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జల బాల శంకరయ్య (సిరిసిల్ల)డాక్టర్ గంగ్ర లక్ష్మణ్ రావు (కరీంనగర్)శ్రీ జంట్యాల భూమేష్ (సిరిసిల్ల) హాజరై ప్రసంగించారు.కార్యక్రమంలో జాతి,మత,కుల భేదాలు లేకుండా అనేకమంది భక్తులు, వక్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.శనిగరం 4 చెందిన శ్రీ లహరికృష్ణ స్తుతి ధ్యాన కేంద్ర ప్రతినిధులు బి. రమేష్, పి.కనకయ్య,కె. రవీందర్ లు పాల్గొన్నారు.



## సనాతన ధర్మంతోనే విశ్వ కళ్యాణం.. దేశహితమే సంఘ లక్ష్యం





చందుర్తి అక్టోబర్ 4(నిజం న్యూస్): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలో విజయదశమి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నమనేని ఆంజనేయ రావు రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు , ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా సంఘచాలక్ మాననీయ శ్రీ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ దేశ ఉన్నతి కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ఆర్ఎస్ఎస్ ఎంతో కృషి చేస్తుంది అని దానిలో అందరం భాగస్వాములు కావాలని అన్నారు. మననీయ జిల్లా సంఘచాలక్ మాట్లాడుతూ భారతదేశ హిందూ దేశమని, హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని వారు తెలిపారు. ప్రపంచానికి జ్ఞానాన్ని అందించినది భారతదేశమని, అందుకే ఈ దేశాన్ని జ్ఞానభూమి అని కొన్ని లక్షల సంవత్సరాలుగా ప్రపంచానికి మార్గదర్శనం చేస్తూ విశ్వ గురువుగా ఉంది అని, భారతదేశం అనేది పుణ్యభూమి అని ఈ దేశంలో దేవతలు పుట్టి తిరిగారని, అందుకే ఋగ్వేదంలో దుర్లభం భారతి జన్మ మానస తత్రుదుర్గం అని, ఈ దేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని, స్వామి వివేకానంద విశ్వమాత సభలో మాట్లాడిన తర్వాత ఈ నేలపై నేరుగా పాదం మోపకుండా నేలపై పోర్లాడడం జరిగింది అని అలాంటిది ఈ పుణ్యభూమి అని వారు అన్నారు. ఇలాంటి దేశం ఎందుకు బానిసత్వంలోకి వెళ్లిందని చరిత్రను పరిశోధించిన డాక్టర్ హెగ్డేవార్ ఈ దేశ ప్రజల మధ్య ఐక్యత, ఈ దేశం నాది అనే భావన లేని కారణంగానే ఈ స్థితిలో ఉందని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే వచ్చిన స్వాతంత్రం పోకుండా ఉండడానికి, హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం, ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడానికి, సంఘ శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణం, జాతీయ భావాలను పెంపొందించాలని 1925లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ఐదు ఆరు మంది చిన్న పిల్లలతో సంఘాన్ని స్థాపించడం జరిగిందని వారు చెప్పారు. ఇలా స్థాపించిన సంఘం అనేక ఒడిదురుకులను ఎదుర్కొని, ఈ వంద సంవత్సరాల కాల వ్యవధిలో స్వయం సేవకుల కృషితో ఎన్నో విజయాలను సాధించిందని, ప్రస్తుతం సమాజంలో కూడా మార్పు దిశగా పంచ పరివర్తన కార్యక్రమాలను సంఘం కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తుందని, ఈ శతాబ్దిలో ప్రతి గ్రామంలో శాఖ నిర్వహించుకోవాలని, సంఘం యొక్క సిద్ధాంతాన్ని అందరికీ అర్థమయ్యే విధంగా చేయాలని, ఈరోజు మీకు పరిచయమైనది ఇంకా మనం మిత్రులు కావచ్చు మన బంధువులు కావచ్చు మన వాళ్లు కావచ్చు అందరికీ తెలియజేసి మునుముందు జరిగే కార్యక్రమాల్లో అందరం పాల్గొందామని ఆ ఈశ్వరుని యొక్క ఆశీస్సులు మనపై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, దేశ నిర్మాణంలో మన వంతు పాత్ర పోషిద్దామని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కట్ట లింగంపేట, లింగంపేట గ్రామ స్వయం సేవకులు,గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు మాతలు, యువకులు పిల్లలు పాల్గొన్నారు.

## అడ్డకల్ ఎస్సై చొరవతో ప్రేమజంటకు వివాహం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 04 (నిజం చెపుతాం) గత సంవత్సరం నుండి కందూర్ గ్రామనికి చెందిన ముష్టి శివ బిసి, దోమ రాధ వయస్సు(22) ఎస్సీ మాదిగ ప్రేమించి, వివాహం చేసుకుంటానని గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించడంతో... జిల్లా అడిసినల్ ఎస్పీ రత్నం మహబూబ్ నగర్ గారికి ప్రజావాణి లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా అడిషనల్ ఎస్పీ,అడ్డకల్ ఎస్సై శ్రీనివాస్ చొరవతో కందూరు గ్రామానికి చెందిన ముష్టి శివ మరియు కుటుంబీకులను వివరణ కోరగా.., ముష్టి శివ వివాహం చేసుకుంటానని, ఒక్క ఎకరం భూమి దోమరాధ పేరు మీద రిజిస్టర్ చేయించి, ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఇట్టి కంప్లైంట్ కు సంబంధించి నేడు తేదీ 4/10/2025 శనివారం ఉదయం 9:30 నిముషాలకు కందూరు రామాలయంలో ఇరువురి కుటుంబీకులు పెద్దల సమక్షంలో ముష్టి శివ, దోమ రాధాను వివాహం చేసుకోవడం జరిగింది. వివాహం అనంతరం నా భార్యను మంచిగా చూసుకుంటానని నా కుటుంబీకులు, రాఘవేందర్ అన్న, వదిన, కొత్త శీను బావ, అక్క ఇకపై నా భార్య దోమ రాధకు భరోసా కల్పిస్తూ కలిసి జీవిస్తామని పెద్దలందరి సమక్షంలో భరోసా కల్పిస్తామని ఒప్పుకోవడం జరిగింది. ఇట్టి వివాహానికి, కందూర్ గ్రామానికి చెందిన కొత్త శ్రీను, బోయ రమేష్,గట్టు నరేందర్, దోమ కరెన్న, వెంకటయ్య,రాంచందర్, ఓపాలా కృష్ణయ్య, రాములు, మరియు మంగరాయి వెంకటేశ్వర్లు, యాదయ్య, దయాకర్, నరేందర్ గౌడ్, అంజి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## పెద్దపాక. సాయమ్మ కి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్, ఎం ఈ ఎఫ్, బిఎస్ఐ తెలంగాణ సాంస్కృతిక కళాబృందం

పాలేరు, భైరవునిపల్లి. అక్టోబర్ 04 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన ( ఐ.కె.పి సి.సి) పెద్దపాక వెంకటేశ్వర్లు మాతృమూర్తి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న హాస్పటల్ నందు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి. బిఎస్ఐ. ఎం ఈ ఎఫ్. వెంకటేశ్వర్లు స్వగృహమైన భైరవునిపల్లి గ్రామంలో ఈరోజు అంత్యక్రియలు కార్యక్రమానికి హాజరై పెద్దపాక సాయమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెస్పీ నాయకులు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి కళాబృందం ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన సదస్సు..




**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. కృష్ణయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 04 (నిజం చెపుతాం)

వనపర్తి లో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సేవల పై అవగాహన కలిగి ఉండాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి. రజని ఆదేశానుసారం శనివారం వనపర్తి జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి న్యాయ సేవల పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ,లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ పథకం ప్రకారం వారి సంక్షేమ,ప్రయోజనాల గురించి తెలియజేశారు, అదే విధంగా ఆధార్ కార్డు కలిగి ఉండని అనాధ చిన్నారులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఆధార్ సేవల పై న్యాయ సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది.ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్,ఎస్ఐ పి. జలంధర్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాదువెల్లిలో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



యాదగిరిగుట్ట,అక్టోబర్4(నిజంచెపుతా) మండలంలోని సాధువెల్లి గ్రామంలో శనివారం దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాతను గంగమ్మ ఒడికి తరలించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి టపాసుల మోతలు,బ్యాండు చప్పుళ్ల మధ్య యువత నృత్యాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా నిమర్జనోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ హైడ్రా కూల్చివేతలు -కొండాపూర్‌లో పెద్ద ఎత్తున ఆక్రమణల తొలగింపు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కొండాపూర్‌లో 36 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణాల కూల్చివేత, భారీ బందోబస్తు మధ్య అధికారులు చేపట్టిన చర్యలు, సర్వే నెంబర్ 59లో ఉన్న భూములపై వివాదం, 12 మంది రైతుల ఆధీనంలో ఉన్న భూములపై ప్రభుత్వం హక్కు వాదన, ఆస్తుల మొత్తం విలువ సుమారు ₹3600 కోట్లు అని అధికారుల అంచనా, “60 ఏళ్లుగా మా ఆధీనంలో ఉన్న భూములు” %-% రైతుల వాదన, “భూములను కాపాడుతూ వచ్చాం, అవి మా హక్కు” %-% రైతుల వ్యాఖ్యలు, రంగారెడ్డి జిల్లా కోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు, అయితే హైకోర్టు ప్రభుత్వం పక్షాన తీర్పు ఇవ్వడం.

# ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం




మాడ్గుల అక్టోబర్ 4(నిజం చెపుతాం): మండల పరిధిలోని ఇర్విన్ గ్రామానికి చెందిన డ్రైవర్ బొల్లమోని మొగులయ్య ప్రమాదవశాత్తు ఈ నెల 2న ఇంటి స్లాబు పైనుండి జారి కింద పడడంతో బలమైన గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఇర్విన్ రథసారధి లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధితుడిని పరామర్శించి వారు సమకూర్చిన 10 వేల రూపాయలను బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుండె రాములు, ఉపాధ్యక్షుడు బావండ్ల పల్లి రాములు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వనపర్తిలో నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన

**- మారుతున్న వనపర్తి రూపు రేఖలు**
**- చరిత్రలో మరపురాని బృహత్తర కార్యక్రమం**
**- శంకుస్థాపనకు హైకోర్టు న్యాయమూర్తులు రాక**
**- విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ వెల్లడి**









**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 04 (నిజం చెపుతాం)**

వనపర్తి జిల్లా కేంద్రంలో మరి కుంట నాగవరం గ్రామ శివారు ప్రాంతంలో ఈనెల 5 న నూతన సమీకృత కోర్టు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు వనపర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం వనపర్తి బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 20 ఎకరాల స్థలంలో 81 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న సమీకృత 10ం2 నూతన భవనాలకు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరిష్ కుమార్ పర్చువల్ గా ఉదయం 10:35 నిమిషాలకు కోర్టు భవనానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి, తో పాటు హైకోర్టు జస్టిస్ నాగార్జున తో పాటు తెలంగాణ ప్రస్తుత ఈ ఆర్ సి చైర్మన్ జస్టిస్ సాంబశివ నాయుడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, తదితర పెద్దలు పుర ప్రముఖులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనాల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవనాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, 2021లో ఆనాటి ప్రభుత్వం నాగవరం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 200 నెంబర్ లో తెలంగాణలోనే ఎక్కడ లేని విధంగా 20 ఎకరాల సువిశాలమైన స్థలాన్ని నూతన కోర్టు భవనాల కోసం స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. రాజ మహల్ ను తలపించే విధంగా ఈ కోర్టు భవనాన్ని నిర్మించడం జరుగుతుందని రాబోయే భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో ఈ భవన నిర్మాణం జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే వనపర్తి లో కొనసాగుతున్న కోర్టు భవనాలు న్యాయస్థానం ఆధీనంలో ఉంటాయని గతంలోని పాత కోర్టు భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగించుకుంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాక ప్రస్తుతం వనపర్తి లో 7 కోర్టులు ఉన్నాయని అందులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుతో పాటు ఫస్ట్ అడిషనల్ సెకండ్ అడిషనల్ కోట్లతో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, కోర్టు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా కోర్టుతో పాటు, ఫోక్సో కోర్టు, జువెనల్ జూనియర్ జస్టిస్ బోర్డ్, కోర్టులు కొనసాగుతున్నాయని తెలిపారు, మొత్తం 7 కోర్టులు కొనసాగుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన భవనం ప్రారంభం అయిన వెంటనే 10 ం2 కోర్టులు అందుబాటులోకి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే వనపర్తి జిల్లా కేంద్రం విద్య పరంగా క్రీడలపరంగా అనేక విద్యాసంస్థలు ఇంజనీరింగ్ కళాశాలలో మెడికల్ కళాశాలలో, నర్సింగ్ కళాశాలలతో పాటు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాన్ని వనపర్తికి మంజూరు చేసిందని ఆయన తెలిపారు, ప్రస్తుతం అన్ని కూడా ఒకే చోట నాగవరం గ్రామ శివారు మరికుంట ప్రాంతంలో, సర్వేనెంబర్ 200 లో కొనసాగుతున్నాయని అన్నారు, అందుకే వనపర్తి జిల్లా కు 81 కోట్ల రూపాయలతో మంజూరైన కోర్టు భవనాలను కూడా అదే ప్రాంతంలో నిర్మిస్తూ రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు, వనపర్తి జిల్లా దిన దినానికి ఎంతో అభివృద్ధి చెందుతుందని విలువైన కోట్ల రూపాయల భూములు అందుబాటులో లేకపోయినా కూడా వనపర్తి జిల్లాలో కలిసిపోయిన నాగవరం మరికుంట గ్రామాల సమీపంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని అందుకే కోర్టు భవనం కూడా అక్కడ నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమంది. ముందు చూపుతో ఆలోచన చేయకుండా భావితరాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో హైదరాబాద్ నగరానికి దీటుగా విస్తరిస్తున్న వనపర్తి జిల్లా కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆయన సూచించారు, అక్టోబర్ 5 ఆదివారం నిర్వహించే ఈ గొప్ప బృహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్క న్యాయవాది విధిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరికి ఆహ్వానం ఉందని ఆయన పేర్కొన్నారు, ఈ విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు డి .శ్యామ్, కే వెంకటరమణ, కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాస్ గౌడ్, ఎండి నిరంజన్ (బాబ), భరత్ కుమార్, నాచనాలి రాజు, తో పాటు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జి ,రాజు తదితరులు పాల్గొన్నారు.వా

# ప్రజల గళం, వినేది ఎవరు?

**-చిన్న పత్రికలే నిలబడితే..పెద్ద పత్రిక నేతలు, అధికారులు మౌనం ఎందుకు?**
**-చిన్న పత్రికలు రాసే వార్తలను యూట్యూబ్ లను పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**





శేరిలింగంపల్లి,అక్టోబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రజా స్వామ్యం అనేది ప్రజల సమస్యలతోనే బలపడుతుంది. కానీ ఈ రోజులలో గచ్చిబౌలి బసవతారక నగర్ వాసుల సమస్యలు చూస్తే ప్రజల కోసం ఉన్న ప్రజాప్రతినిధులు ఎక్కడ? అనే ప్రశ్న కలుగుతుంది. బసవతారక నగర్ లో నీటి సమస్య, కరెంట్, లేక చాలా ఇందు పడుచున్నారు. ప్రజల పక్షాన నిలిచిన చిన్న పత్రికలు, యూట్యూబ్ చానల్ లు, స్థానిక మీడియా మాత్రమే ప్రజల బాధను వెలుగులోకి తెస్తున్నాయి. పెద్ద పత్రికలు పట్టించుకోకపోయినా, ఈ చిన్న పత్రికలే బసవతారక నగర్ వాసుల ఆవేదనకు స్వరమయ్యాయి. నిజానికి, ఇదే ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర బలహీనుల పక్షాన నిలబడటం, వారి గళాన్ని ప్రతిధ్వనింప జేయడం ముఖ్యం, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు స్పందించకుండ నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు తమకు అవసరం ఉన్నప్పుడు మాత్రమే ప్రజల దగ్గరికి వెళ్తున్నారు. కానీ ప్రజలు ఇబ్బందులలో ఉన్నప్పుడు, సమస్యలు ఎదుర్కొంటు న్నప్పుడు మాత్రం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తరని కాలనీ వాసుల ఆరోపణలు తక్కువ కావు. ముఖ్యంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రవర్తనపై వచ్చిన విమర్శలు ప్రజలలో ఆగ్రహం పెంచుతున్నాయి. ప్రజాసమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనమవుతుంది. నాలుగు దశాబ్దాలుగా జీవిస్తున్న బసవతారక నగర్ వాసులపై “ఒక్క గుడిసెకు 3 లక్షలు ఇస్తాను, లేకుంటే ఏమీ దక్కవు” అని భయపెట్టడం ప్రజా ప్రతినిధి బాధ్యతలకు విరుద్ధం అని, గుడిసెల చుట్టూ అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మించి వాసులను మానసికంగా కుంగదీయడం మరింత విచారకరం, ప్రజలు రక్షణ కోసం ఎన్నుకున్న నేతలే ముప్పుగా మారితే ఎక్కడికి వెళ్ళాలి? శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, కృష్ణ, నర్సింగ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే బసవతరక్ నగర్ వాసుల దగ్గరకు వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం ప్రజలకు ఊరటనిచ్చింది. ఆయన జోక్యంతో కాంపౌండ్ తొలగించబడటం, కాలనీ వాసులకు భరోసా కలగడం ఈరోజు రాజకీయ నాయకులందరికీ ఒక పాఠం కావాలి, ప్రజల అండగా ఉండడం రాజకీయాల అసలు ఉద్దేశం అని గుర్తు చేయడం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన పనికి “అధికారుల మౌనం, బాధాకరం” అధికారులు కూడా ఈ విషయంలో మౌనంగా ఉండడం ప్రజలకు మరో ఆవేదన, సమస్యలు వచ్చినప్పుడు ముందడుగు వేయాల్సింది వారు, కానీ ప్రజల సమస్యలను పక్కన పెట్టి నిశ్శబ్దంగా ఉండటం పరిపాలనా యంత్రాంగం మీద నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ప్రజలు ఎన్నోసార్లు నిర్లక్ష్యం ఎదుర్కొంటూ వస్తున్నారు. అయినప్పటికీ, వారు న్యాయం కోసం పోరాటం ఆపడం లేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ మౌనం, నిర్లక్ష్యం కొనసాగిస్తే రాబోయే రోజులలో ప్రజల కోపం వారిపై ఎలాంటి తీర్పు ఇస్తుందో ఊహించుకోవాలి.ప్రజల గళం వినేవారే నిజమైన నాయకులు. లేకపోతే ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని, పదవిని ఎప్పటికీ కాపాడుకోలేరు. వెంటనే బసవతారక్ నగర్ వాసులకు అన్ని మౌలిక సదుపాయాలు ముందుగా గచ్చిబౌలి ఏఈ స్పందించి కరెంట్ మీటర్లు ఇవ్వాలని, అలగే జిహెచ్ఎంసి తాగునీరు కల్పించాలని అధికారులను కాలనీ ప్రజలు కోరుకున్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ కు భారీ చేరికలు...

**-మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ రోజు మసీద్‌బండ్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూనగర్ కాలనీకి చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని విడిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సఫియా బేగం నేతృత్వంలో జరిగింది, మారబోయిన రవి యాదవ్ కొత్తగ చేరిన ప్రతి సభ్యుడిని గులాబీ కండువాతో సత్కరించి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ “బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల, వృద్ధుల, మరియు మహిళల పక్కన నిలబడిన పార్టీ. ప్రస్తుతం రాష్ట్రంలో పింఛనుల పంపిణీలో అనేక మంది వృద్ధులు, మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో వృద్ధులకు సమయానికి వివిధ సంక్షేమ సహాయాలు అందించబడ్డాయని మేము గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు. ఈ కొత్త చేరికలు మా పక్షాన్ని మరింత శక్తివంతం చేస్తాయి ు ప్రజల సంక్షేమం కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తాం.” ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, నర్సింహా గౌడ్, సఫియా బేగం, పార్వతి, జనాబాయి, రుక్కమ్మ, మల్లేష్, భాగ్యమ్మ , రమేష్, షేక్ యూనుస్, మన్నెం, రాధమ్మ, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అందరి చూపు ఆ పదవి వైపే





మాడ్గుల అక్టోబర్ 04(నిజం చెపుతాం):మాడ్గుల మండల జడ్పిటిసి గత నాలుగు పర్యాయాలుగా జరిగిన స్థానిక ఎన్నికలలో బీసీ వర్గానికి అనుకూలించక పోవడంతో ఇటీవల ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు విడుదల చేసిన నోటిఫికేషన్ లో మాడ్గుల మండల జడ్పిటిసి స్థానం బీసీ వర్గానికి కేటాయించారు.దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి నాయకుల కొందరి చూపు ఆ పదవిపై ఉన్నట్టు తెలుస్తుంది. అధికార పార్టీ నుండి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మాడ్గుల తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్,ఆ పదవి కొరకు ఎవరి ప్రయత్నాలు వారు సాగిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నుండి మాడ్గుల తాజా మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి పగడాల రవి కుమారుడు దేవేందర్,గౌని లాలయ్య గౌడ్,చిత్తాపురం నిరంజన్ వీరు నలుగురు ఎవరి ప్రయత్నాలు వారు లోలోపల చేస్తున్నట్టు తెలుస్తుంది.ఇకపోతే కల్వకుర్తి నియోజకవర్గం నుండి బిజెపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పలు పర్యాయాలుగా పోటీ చేసి అత్యధిక ఓట్లు సాధించిన తల్లోజు ఆచారికి ఈ నియోజకవర్గంలో బలమైన పేరు ఉండడంతో ఆ పార్టీ తరఫున మాడ్గుల మండల నుండి కాసుల వెంకటేష్,కోట్ల వెంకటేష్, నల్ల కాసుల పెద్ద యాదవ్ పోటీపడుతున్నట్టు సమాచారం.బడుగు బలహీన వర్గాల పార్టీ అయిన బీఎస్పీ నుండి అభ్యర్థి బరిలో నిలుస్తున్నట్టు తెలుస్తుంది. బిఎస్పి అభ్యర్థి కనుక బరిలో ఉంటే ఆ ప్రభావం ఏ పార్టీ అభ్యర్థిపై పడునో వేచి చూడక తప్పదు.ఏదేమైనప్పటికీ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్ లో తమకే బీఫామ్ అంటే తమకే అంటు చెప్పుకునే ఆశావహులలో ప్రజలలో ఉన్న పరపతి,వారి గుణగణాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటే అదృష్టం ఎవరికి వరించునో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# ప్రతి ఒక్కరు ఎన్నికలకు పూర్తి గా సిద్ధమై ఉండాలి

**- ఎస్పీ అఖిల్ మహజన్**



బోథ్ అక్టోబర్ 04,(నిజం చెపుతాం) ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సిద్ధమై ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం బజార్హత్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన అనంతరం స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి కేసుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండింగ్స్ లేకుండా ఉండాలని తెలిపారు .పోలీస్ స్టేషన్ నిర్వహణలో 5 ఎస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామనా విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, సమాచార వ్యవస్థను ప్రతిష్టల చేసుకుని, ఎలాంటి సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామస్తులతో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ క్రైమ్, డిజిటల్ పాడు, గంజాయి మదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలుగు అనర్థాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. యువత, మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలు చెడు వ్యసనాల బారిన పడకుండా, చదువుపై ఉన్న ఆవశ్యకతలను తెలియజేసి ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ,డిఎస్పి ఎల్జీవన్ రెడ్డి, బోథ్ సిఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బొందిడి గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఆడే గజేందర్

నేరడిగొండ అక్టోబర్ 04(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ఆడే సక్కారం ఫౌండేషన్ సౌజన్యంతో రూ 4 లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గ్రామస్తులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన సక్కారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు క్రాంతి కుమార్ నాయక్, సతీష్ నాయక్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే షీలా, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్





రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు అక్టోబర్ 4( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని వనవాసి కల్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి వెంకటేశ్వర్ రావు దేశ్ పాండే గారు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్. బంగల్ పేట్ బస్తి ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్త వెంకటేశ్వర్ రావు దేశ్ పాండే ( వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి) ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొర్తికంటి లింగన్న గారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ్ కిన్నెర్ల రవి,మైసర్ల రమణ,సాధం అరవింద్, పి. కృష్ణ, విలాస్, మంద పవన్, సుదర్శన్ చారి, శ్రీను, పబ్బోజు శ్రీనివాస్ చారి సాయి, మురళి తాడిచెట్ల వంశీకృష్ణ తాడిచెర్ల మధుకర్ స్వయం సేవకులు తదితరులు పాలుగోన్నారు.

# బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

నేరడిగొండ అక్టోబర్ 04(నిజం చెపుతాం) నెరడిగొండ మండలంలోని కుప్టి మరియు కుమారి,గాజలి, గాంధారి, గ్రామల్లో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ రాకపోవడంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఈరోజు నెరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి వినతిపత్రం అందజేశారు. జియో బూస్టర్ ఉన్నప్పటికీని సరియైన సిగ్నల్స్ రావడం లేదని కరెంటు పోతే సిగ్నల్ కట్ అవుతుందని ఎప్పుడు సిగ్నల్ ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని రోజురోజుకు వినియోగదారుల సెల్ ఫోన్ వాడకం ఎక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తమ గ్రామానికి బిఎస్ఎన్ఎల్ 5జి టవర్ ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.ఇందులో కుమారి



మాజీ ఎంపీటీసీ వొర్స సవిత-చంద్రశేఖర్ యాదవ్, పొట్టవతి శ్రీనివాస్, రెడ్ల కమలాకర్ రెడ్డి, కైరం కొండ ఉదయ్, అలకంటి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

# పలువురిని పరామర్శించిన పార్లమెంట్ సభ్యులు నగేష్

నేరడిగోండ మండలంలోని పలువురుని ఈరోజు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గోడెం నగేష్ పరామర్శించారు వడూరు గ్రామంలోని ఉప్పు పోశెట్టి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది మరియు తేజపూర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఈ విషయం తెలుసుకున్న లోక్ సభ సభ్యులు వారిని పరామర్శించడం జరిగింది మరియు అదేవిధంగా తేజపూర్ గ్రామంలోని రెండు రోజుల క్రితం సోలార్ ఫెన్సింగ్ కారణంగా మరణించిన ఏలేటి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలియపరచడం జరిగింది పార్లమెంట్ సభ్యుల వెంట సీనియర్ నాయకులు గాదె శంకర్, మండల ఉపాధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు కొప్పుల గంగారెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ వెంకటరమణ, మాజీ ఎంపీసీ ధ్రువరాజు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ జివి రమణ, బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ తదితరులు ఉన్నారు




# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- తాళ్లూరి మౌనిక**

**- ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉండాలి**

**అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు**

బోనకల్ అక్టోబర్ 4 నిజం చెపుతాం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎలక్షన్ ప్రబారి మట్ట దుర్గ ప్రసాద్ రెడ్డి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు , ఎలక్షన్ కో కన్వీనర్ మందపల్లి పాపారావు సమక్షంలో మండల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్, మందపల్లి పాపారావు, దొంత రాధాకృష్ణ, కాలసాని పరుశురాం మరిదు పరశురాముడు, వజ్రాల మల్లాచారి, బంధం నాగేశ్వరరావు, దోరగాని కృష్ణ బంధం వెంకటేశ్వర్లు, వేల్పుల కృష్ణ, మామిళ్ళ కోటేశ్వరరావు, పెంట్యాల ప్రవీణ్, బుల్లి పోగు నరేష్ , బెజవాడ నాగ శివాజీ, డి.వి.రామారావు, బోయినపల్లి గోపాల్, పాపినేని మోహన్ రావు, దొంతే బోయిన వెంకట్రావు, చెన్నకేశ ఐతం రాజు, మరిదు రామారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్, మందపల్లి పాపారావు, దొంత రాధాకృష్ణ, కాలసాని పరుశురాం మరిదు పరశురాముడు, వజ్రాల మల్లాచారి, బంధం నాగేశ్వరరావు, దోరగాని కృష్ణ బంధం వెంకటేశ్వర్లు, వేల్పుల కృష్ణ, మామిళ్ళ కోటేశ్వరరావు, పెంట్యాల ప్రవీణ్, బుల్లి పోగు నరేష్ , బెజవాడ నాగ శివాజీ, డి.వి.రామారావు, బోయినపల్లి గోపాల్, పాపినేని మోహన్ రావు, దొంతే బోయిన వెంకట్రావు, చెన్నకేశ ఐతం రాజు, మరిదు రామారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు






**- అలరించిన కూచిపూడి నృత్యం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 4 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా శనివారం కుమారి శివాని వాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, బ్రహ్మాంజలి, జతిస్వరం, తాండవ నృత్యకారి, శ్రీ లలిత హారతి, శివాష్టకం, గరుడ గమన, శ్యామలే మీనాక్షి, శ్రీమాన్ నారాయణ, అంతయు నీవే, మూషిక వాహన, జగడపు, పలుకే బంగారమాయెనా అంశాలను శ్రీ వర్షిణి, శ్రీకరీ, సప్నా, రాధా, వైష్ణవి, రేవతి , పర్ణిక, ఉద్విత, కావ్య, వెన్నెల, వర్ష, ప్రణయ, శరణ్య, సేజల్ , దేవంశీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఎన్నికల నియమావళి (కోడ్) ముగిసే వరకు ప్రజావాణి రద్దు

**- జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 ( నిజం చెపుతాం)జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ప్రజలు సహకరించాలని తెలిపారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 ( నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాలను శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎం టి, ఆర్ ఐ స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును నిషితంగా పరిశీలించారు.పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాసేవలో క్రమశిక్షణ, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి. రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ. నరసింహ, ఎస్సై లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 ( నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాలను శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎం టి, ఆర్ ఐ స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును నిషితంగా పరిశీలించారు.పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాసేవలో క్రమశిక్షణ, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి. రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ. నరసింహ, ఎస్సై లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# నూతన యూనియన్ ఏర్పాటు

**- యూనియన్ కార్డులు అందజేసిన అనంత ప్రకాష్**



పాలక వీడు అక్టోబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్ సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం మిగడం పాడు తండాలో యూనియన్ మీటింగ్ కు హాజరైన సిఐటియు నాయకులు అనంత ప్రకాష్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కొరకు సంఘటితంగా పోరాటం చేయాలని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సౌకర్యాలు పొందాలని సిఐటియు నిరంతరం కార్మికుల రక్షణకు అండగా నిలబడుతుందని అన్నారు సిఐటియు అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మికులు కొత్త లేబర్ కార్డులు యూనియన్ కార్డులు మండల నాయకులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది అలాగే బొత్తల పాలెం అలింగాపురం పాలకవీడు మండలంలో సర్వే నిర్వహిస్తున్న మండల అధ్యక్ష కార్యదర్శులు 25 సంవత్సరాల సభ్యత్వాలు కట్టించడం జరిగింది వెల్ఫేర్ బోర్డు కార్డు నుండి వచ్చే బెనిఫిట్స్ గురించి మీటింగ్లో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు సహాయ కార్యదర్శి అన్నారావు కోశాధికారి శంకర్ మండల మహిళా అధ్యక్షురాలు మాతంగి రుతమ్మ కపురియా శివ రామారావు గోపాల్ విజయ లక్ష్మి పార్వతి మహిళలు పాల్గొన్నారు

# కరెంట్ మోటార్ దొంగలు అరెస్టు..




హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ చెందిన చలువాది నర్సింహా రావు తండ్రి గోపయ్య అనునతనికి హుజూర్నగర్ పట్టణ శివారులోని వేపల సింగారం గ్రామంకి వెళ్లే రోడ్డు నందు రెండు ఎకరాల వ్యవసాయ భూమి కలదు అట్టి వ్యవసాయ భూమిలో గత రెండు రోజుల క్రితం 5 హెచ్ పి కరెంట్ మోటార్ పోయినది అట్టి విషయం నందు చలువాది నరసింహారావు హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీస్ వారు కేసు నెంబర్ 199/2025 నందు కేసు నమోదు చేసినారు, ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో మఠంపల్లి క్రాస్ రోడ్డు వద్ద హుజూర్నగర్ ఎస్సై మోహనుబాబు మరియు సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా వాహనాల తనిఖీలలో భాగంగా ఇద్దరు వ్యక్తులు మారుతి సుజికి వ్యాను నెంబర్ టీఎస్05 ఇవి 8330 గల వాహనంలో పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా అట్టి అనుమానితులను పోలీస్ వారు పట్టుబడి చేసి పోలీసు స్టేషన్ తీసుకొచ్చి విచారించగా వారు గత రెండు రోజులుల క్రితం ఫిర్యాది యొక్క 5 హెచ్ పి కరెంట్ మోటార్ ని ఇద్దరు కలిసి దొంగలించినట్లు నేరమును ఒప్పుకోనగా వారిని ఈరోజు రిమాండ్ నిమిత్తం హుజూర్నగర్ కోర్టు కి రిమాండ్ నిమిత్తం పంపనైనంది. అట్టి నేరస్తుల యొక్క వివరాలు తెలుసుకొనగా సంగిశెట్టి నరేష్ తండ్రి సత్యనారాయణ కులం: పద్మశాలి గ్రామం మరియు ఇంకో వ్యక్తి పేరు శ్రీరాముల నాగచారి తండ్రి ఏడుకొండలు కులంబీ విశ్వబ్రాహ్మణ వీరిద్దరి గ్రామం వేపాల సింగారం హుజూర్నగర్ మండలం అని తెలిసినది,ఇట్టి కేసు నందు హెచ్.పీమోటర్ ను మరియు కేసులో ఉపయోగించిన వాహనమును స్వాధీనం చేసుకోనైనది, మోటార్ యొక్క విలువ సుమారుగా 10 వేల రూపాయలు కలదు, ఇట్టి నేరస్తులను పట్టుబడి చేసిన ఎస్సైమోహనుబాబు ని మరియు సిబ్బందిని సీఐ హుజూర్నగర్ చరమంద రాజు అభినందించినారు

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు

**అక్టోబర్ 4 /నిజం చెపుతాం సూర్యాపేట శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు**



ఉత్తమ్ కుమార్ రెడ్డికోమటి రెడ్డి వెంకట్ రెడ్డిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ దివంగత మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. మంత్రులు,ప్రముఖులు నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి దివంగత నేతకు ఘన నివాళులర్పించారు.ప్రజల కడసారి సందర్శనార్థం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని తుంగతుర్తి లోని వారి వ్యవసాయ క్షేత్రం లో ఉంచారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వృద్ధులు,వికలాంగుల సంక్షేమ శాఖ, ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లురు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు దివంగత నేత దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి,జగదీశ్ రెడ్డి, బి లక్ష్మారెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,ఇతర ప్రముఖులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.తమ దివంగత నేత ను చివరి చూపు చూసేందుకు ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా వచ్చి నివాళులు అర్పించారు.అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

## పంట పొలాల్లో ఎలుకల నివారణకు మందులు పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు



బాపట్ల( నిజం చెపుతాం)కర్లపాలెం మండలంలోని పేరలి గ్రామ రైతులకు పంట పొలాలలో ఎలుకల నివారణకు మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేరలి గ్రామ వ్యవసాయ సహాయకులు థామస్ గ్లోరీ అమృత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించే బ్రోమోడైయోలిన్ అనే మందును, నూకలు, నూనెతో కలిపిన విషపు ఎరను తయారు చేసి ఒక్కొక్క పొట్లానికి 10 గ్రాములు చొప్పున కట్టి ఎకరాకు 20 పొట్లాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రములో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన హెూంగార్డులకు సన్మానంచేసిన ఎస్సై రవీంద్ర కుమార్.




నేరేడుచర్ల, అక్టోబర్ 4/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లోపనిచేస్తు బదిలీ అయిన హెూంగార్డులను శనివారం ఎస్ ఐ రవీందర్ సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజ సేవకు దోహదపడుతుందన్నారు, ఉద్యోగులకు బదిలీ సాధారణమని మెరుగైన సేవలందించినప్పుడు పనిచేసిన అన్నిచోట్ల గుర్తింపు లభిస్తుందని తెలిపారు, బదిలీపై వెళ్లిన హెూంగార్డులు ఏడుకొండలు, శ్రీనివాస్, నాగరాజు, హతిరాం, ఎండి అన్వర్లను శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు రాములు, సురేందర్, సిబ్బంది సురేష్ ,నాగరాజు, హనుమ, డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

**- బడే నాగజ్యోతి బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**
**- ఐక్యమత్యమే మహాబలం కలిసికట్టుగా పని చేస్తే విజయం తథ్యం**
**- బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు**
**- అసమర్ధ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం**
**- కెసిఆర్ సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**
**- కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు**
**- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అధైర్యపడకండి...బడే నాగజ్యోతి**



గోవిందరావుపేట ప్రతినిధి అక్టోబర్ 4( నిజంచెపుతాం)

గోవిందరావుపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్ ఈ కాంగ్రెస్ అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మహిళలను నిరుద్యోగులను సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యమత్యం గా పనిచేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు ప్రజలకు రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాలను అమలు కాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు అధికారం సాధించాలని గ్రామాల్లో కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాలబోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారు ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కేసీఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులుగా వేయాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ పాటలు ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డ గ్యారంటీలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాలలో తిరిగి గ్యారంటీ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీని ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కోరిక గోవింద నాయక్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లాకవతు నరసింహ నాయక్ ,మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, వెలిశాల స్వరూప,ఆలూరు శ్రీనివాసరావు, లావుడియా రామచందర్ లాకావత్ చందులాల్,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ,మహిళా మండల అధ్యక్షురాలు బత్తుల రాణి, ఇరుప విజయ,ఏ హనుమంతరావు, పూర్ణచందర్,ఏ రమేష్ తాటికొండ శ్రీనివాస చారి,బి కేదారి,అజ్మీర సురేష్, తదితరులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సంకాడ పంచాయతీలో గ్రామ సభ.

**- ఆది కర్మయోగి అభియాన్, జిఎస్టి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన**



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 4 గూడెం కొత్త వీధి మండలం లో సంకాడ గ్రామపంచాయతీ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ అధ్యక్షుతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీలో అధికంగా రక్షిత మంచినీటి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆమలకే ప్రాధాన్యత కల్పిస్తూ నిధులు కేటాయిస్తున్నామని సర్పంచ్ దేశగిరి నాగులమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆది కర్మయోగి అభియాన్, జిఎస్టి కార్యక్రమాలపై ఆమె పంచాయతీలో ఉన్న గ్రామస్తులు వివరించారు . గ్రామపంచాయతీకి వచ్చిన 14వ15వ ఫైనాన్స్ నిధులు జమ వివరాలను గ్రామసభలో తెలియజేశారు. మంజూరైన నిధులతో చేపట్టిన కార్యక్రమాలను గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి రాణి గ్రామసభలో తెలియజేశారు. వివిధ శాఖల అధికారులు చేపట్టిన కార్యక్రమాలను వివరాలను గ్రామసభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ పంచాయతీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఉలం ఈశ్వరరావు,మాజీ ఎంపీటీసీ మోట్టడం లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ నూకరాజు, దోంబురి చిట్టిబాబు, సడ్డ బొజ్జబాబు, మామిడి చంటిబాబు, దుచ్చరి కోటి బాబు, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు వరం ఆది కర్మయోగి అభియాన్ పథకం

**- జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి**





నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 4,అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ జె, కొత్తూరు గ్రామంలో శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకం కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన గ్రాస్ రూట్స్ లీడర్షిప్ ప్రోగ్రాం ఆది కర్మయోగి అభియాన్ అన్నారు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రారంభించిందని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల సాధికారత కల్పించడం స్థానిక న్యాయకత్వ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు ప్రధాని మోదీ దర్శనికతో ప్రారంభించిన ఈ పథకం సబ్కాసాథ్ సబ్కావికాస్ సబ్కాప్రయాస్ సేవా పరిష్కారం అనే సూత్రాన్ని ప్రతిపాదించి 1 లక్ష గిరిజన గ్రామాల విజన్ 2030కి సృష్టిస్తామని కేంద్రం నిర్ణయం తీసుకుందని ఈ చోరవతో అట్టడుగు స్థాయిలో ఉన్న గిరిజన అభివృద్ధికి పరివర్తన కలిగించే సామర్థ్యాన్ని కలిగిస్తుందని మిషన్ మోడ్ లో గిరిజన గ్రామాల అభివృద్ధిని సాధించడంలో సహాయపడుతుందన్నారు జులై 10 – 2025 నుంచి కొనసాగుతున్న రాష్ట్ర బ్లాక్ మాస్టర్ ట్రైనర్ల సామర్థ్య పెంపు కోసం రాష్ట్రం నుంచి జిల్లా బ్లాక్ గ్రామస్థాయిలో బహుళ విభాగ పాలన ల్యాబ్ వర్క్ షాపులు ప్రాసెస్ ల్యాబ్ లను నిర్వహించబడిందన్నారు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు పెట్టుబడి వ్యూహాలను రూపొందించడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో బిజెపి మండలం ఉపాధ్యక్షులు కరణం రామచంద్రరావు టిడిపి పంచాయతీ అధ్యక్షులు ముర్ల సంతోష్ సచివాలయం సిబ్బంది అగ్రీకల్చర్ మధన్ వెట్నరి కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# సమస్యని వెంటనే స్పందించి పరిష్కరించిన పంచాయితీ కార్యదర్శి కు కృతజ్ఞతలు



**- రింతాడా ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 4 రింతాడ గ్రామంలో మోటర్ బోర్ షార్ట్ సర్క్యూట్ అయి చెడిపోవడంతో త్రాగు నీటి సమస్యను పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ దృష్టికి ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ తెలియజేయగానే. లితక్షణమే స్పందించిన పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి శుక్రవారం మరమ్మతులు చేయించి, శనివారం నుంచి ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించారు.రింతాడ గ్రామంలో ఏర్పడిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన పంచాయితీ కార్యదర్శి,ఉప సర్పంచ్ ను ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వార్డు సభ్యులు జోగి పడాల్,పాల్సు, ఎలక్ట్రిషన్ అండ్ వెల్డర్ సహాయకులు అర్జున్,గ్రామస్తులు వెంకటేశ్వర్లు,ముద్దు కుమార్, నూకరాజు,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# కుటం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 4, జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని ఆటో డ్రైవర్లకు 17 మందికి నేడు ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా రూ. 15000/- చొప్పున వారి ఖాతాల్లో జమ కావడం జరిగిందని దీంతో ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా నేడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 2,90,669 మంది డ్రైవర్లకు ఏడాదికి రూ. 435.35 కోట్లతో ప్రారంభించడం జరిగింది దీంతో అర్హులైన ఆటో డ్రైవర్లకు లబ్ది చేకూరుతుందని కూటమి ప్రభుత్వ పాలనలో ఆటో డ్రైవర్ల జీవనానికి ఊతం, భవిష్యత్తుకు భరోసా కలుగుతుందని సంకాడ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గంగాధర్, యూనిట్ ఇంచార్జ మామిడి చంటిబాబు, పెస ఉపాధ్యాయులు సడ్డా బొజ్జిపడాల్, కార్యదర్శి ఊలం బాబురావుజనసేన నాయకులు జర్త బాబురావు తదితరులు పాల్గున్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని,మాట ఇచ్చిన ప్రకారం ఆటో డ్రైవర్ల ను ఆదుకునేందుకు ఆటోడ్రైవర్ల సేవా పథకం ను అమలు చేసిందని రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు.స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని అన్నారు.అయితే దీనికారణంగా ఆటో డ్రైవర్లు నష్టపోయే అవకాశం ఉందని గ్రహించి వీరిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపారనీ,అందులో భాగంగానే ఆటో డ్రైవర్లు కోసం ఈ పథకాన్ని తీసుకొని రావటం జరిగిందని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు మూడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికోసం 15 వేలు చొప్పున 436 కోట్లు విడుదల చేయటం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 11,316 మంది లబ్ధి దారులకు 16.97 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, డి.సి.ఎం.ఎస్.చైర్మన్ బండి రామకృష్ణ,మార్కెటింగ్ ఏ.డి.నిత్యానందం,నగర పాలక సంస్థ కమీషనర్ బాపిరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.

# బాపట్ల నియోజకవర్గంలో ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా

**- అప్పికట్లలో అడ్డాగా కొనసాగుతున్న దందా**

**- నాకు తిరుగులేదు, ఎదురులేదు అంటున్న రేషన్ మాఫియా డాన్**

**- డీలర్స్ మొత్తం తనకే ఇవ్వాలంటున్న అప్పికట్ల డాన్**

**- ముడుపుల మత్తులో విజిలెన్స్ %డ% సివిల్ సప్లై అధికారులు, పట్టించుకోని పోలీసులు.**

**-రేషన్ షాప్ ల వద్ద సీసీ కెమెరాలు అన్నారు ఏమయ్యాయి.**

**- ప్రభుత్వ ఆదేశాలు ఇంకా ఇప్పుడు అమలవుతాయి**

**- రోజురోజుకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరందుకుంటుంది**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**కూటమి ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న సదరు రేషన్ డాన్**

**- బియ్యం ఇస్తే ఓకే లేదంటే 6(%ూ%) అస్త్రం**

బాపట్ల (నిజం చెపుతాం)ఇప్పటికే ఈ విషయంపై రాజకీయ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇటీవల సదర నేతకు పదవి ఇవ్వటంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న సదరు సభ్యులు.ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా పలువురు చోటా నాయకులు సహాయంతో,అక్రమ సంపాదన అలవాటు పడి, రేషన్ బియ్యాన్ని యదేచ్ఛగా బహిరంగంగా తరలిస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు, రేషన్ మాఫియా డానులు ఇచ్చే కాసుల వర్షంలో తడుస్తూ అక్రమ రవాణాకు అండగా ఉంటున్నారని విమర్శలు కూడా లేకపోదు. ఏకంగా డీలర్లే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా పేదల బియ్యం పై కన్నేసి బడాబాబులు అండదండలతో దందా, మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. సదరు నేత మా వెనుక ప్రజాప్రతినిధులు ఉన్నారు విజిలెన్స్ అధికారులు మా జేబులో ఉన్నారంటూ ప్రచారం చేసుకుంటున్నారు వినికిడి కూడా ఉంది .పలువురు డీలర్లను భయపెట్టి మరి మాకే రేషన్ బియ్యం ఇవ్వాలంటూ వారిని దబాయిస్తున్నారు. పేదల రేషన్ కోసం వాటి ద్వారా అధిక సంపాదన ధ్యేయంగా ఎదురుచూస్తున్నారు,ఇటు విజిలెన్స్ అధికారులు అటు సివిల్ సప్లై అధికారులు ఇంత జరుగుతున్న అటువైపు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. ఏ డీలర్ అయినా తమకే ఇవ్వాల్సిందే లేదంటే వారి అంతు చూస్తాం,అధికారులకు పట్టిచ్చేస్తాం అనే బెదిరింపు దూరంలో కూడా జరిగినట్టు చర్చ.మరి అధికారులు ఈ దందాపై, అప్పికట్ల అడ్డాగా జరుగుతున్న రైస్ మాఫియా దందాను ఏ విధంగా అడ్డుకుంటారు, ఏ విధంగా స్పందిస్తారో చూడాలి...

# అన్న ఈసారి దేనికే ఎంపీటీసీ...జడ్పిటిసి నా...!

**- ఆశావాపులకు వేడి పెరుగుతున్న పల్లె రాజకీయాలు..?**

**- ఈ నెల 8న హైకోర్టు తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ..??**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 04(నిజం చెపుతాం)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ,పల్లెల్లో సామాన్య ఓటర్ గుండె చప్పుడు పై అన్న ఈసారి ఎంపీటీసీ బరిలో ఉంటున్నావా ....? జడ్పిటిసి పోటీలో ఉంటావా అంటూ... పలకరిస్తూ...ఆశావాపులతో గ్రామ స్థాయిలో ఎక్కడ చూసినా గ్రామ ఓటర్ పలకరింపులు రాజకీయ వేడిని కాక పుట్టిస్తుంది. ఇప్పటికే మాజీ లు తాజాగా పోటీ చేసే నాయకులు సన్నిహితులతో రాజకీయ భవిష్యత్తు చర్చలు మొదలయ్యాయి.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు వాటి స్థానాలను ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం అందుకు తగ్గట్టుగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు తుది తీర్పు ఈనెల 8 న రాష్ట్ర హైకోర్టు తీర్పుపై సర్వత్ర ఉత్కంఠగా మారింది.ఇప్పటికే గత 14 నెలల నుండి స్థానిక సంస్థలకు పాలకులు లేకుండా గ్రామాల అభివృద్ధి సంక్షేమం కుంటుపడింది. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం అమలు చేస్తామని ముందుకు రావడం ఎన్నికల ప్రకటన వెలువడడం తో గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు పోటీ చేసే అభ్యర్థులు ఎవరనేది ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. దీంతో గ్రామాల్లో 'పోటీ'సందడి: సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల వేడి పల్లెల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం) ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న పల్లె రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బజారులో,రచ్చబండ దగ్గర,పొలం గట్లపై... ఎక్కడ చూసినా ఒకటే చర్చ.సామాన్య ప్రజల్లో వినిపిస్తున్న మాటలు దేనికి పోటీ చేస్తున్నావ్ అన్న....? అనేది ఇప్పుడు గ్రామాల్లో తరచుగా వినిపిస్తున్న ప్రశ్న ఎన్నికలు వస్తున్నాయంటే చాలు, పాత స్నేహాలు,బంధుత్వాలు పక్కన పెట్టి,తాము ఏ పార్టీకి ఓటు వేయాలి,తమ అభ్యర్థి ఎవరు అనే ఆలోచనలు ఆసక్తి పెరిగింది.ముఖ్యంగా,'ఎంపీటీసీ' అభ్యర్థులు నేరుగా తమ గ్రామానికి,చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తారు కాబట్టి, వారిపై ఎక్కువ ఆశలు పెట్టుకుంటారు. "వీడైతే మన మనిషి, ఊరి పనులు చేయిస్తడు" అనే నమ్మకం ఒకవైపు.మరోవైపు, "గెలిస్తే మా సంగతి పట్టించుకుంటాడో లేదో....?" అనే సందేహం మరొకవైపు.జడ్పీటీసీ ఎన్నికల విషయానికి వస్తే,ఇది మండల స్థాయి రాజకీయాలను జిల్లా కేంద్రంతో కలుపుతుంది. "జిల్లా పరిషత్‌లో మన సమస్య చెప్తే పైసలొస్తయ్,పనైతది" అని భావిస్తారు. అయితే,జడ్పీటీసీ అభ్యర్థి గ్రామాలకు దూరంగా ఉండటంతో,వారిపై 'నేరుగా అందుబాటులో ఉండే నాయకుడు'అనే భరోసా కొంత తక్కువగా ఉంటుంది. ఎదురుచూస్తున్న పల్లె సమస్యలుఎన్నికలు వస్తున్నాయంటే,గ్రామాల్లోని ప్రాథమిక సమస్యలు మరోసారి తెరపైకి రానున్నాయి. స్థానిక పాలకులు ఉన్నప్పుడే రోడ్లు,నీటి వసతి గ్రామాల అభివృద్ధి సంక్షేమం సాధ్యమని భావిస్తున్నారు. రాజకీయ నేతలు ఎన్నికలప్పుడే వస్తారు,రోడ్లు నీటి మౌలిక వసతుల కల్పన గురించి హామీలు ప్రకటిస్తారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం పై కొన్ని గ్రామాలలో ప్రజల్లో అసంతృప్తి ఉంది. ఈసారి ఎన్నికలలో కూడా ఊరికే మాటలు చెప్పి పోతారా...? హామీ ఇస్తే లిఖితపూర్వకంగా ఇవ్వమని అడుగుతాం" అని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కుల,వర్గ సమీకరణాలు స్థానిక ఎన్నికలు కావడంతో,అభ్యర్థుల కుల,వర్గ సమీకరణాలు కీలకంగా మారతాయి. 'రిజర్వేషన్లు'వచ్చిన తర్వాత,సామాన్యులు కూడా రాజకీయాల్లోకిగ్రామ పాలన చేపట్టనున్నారు. "మన కులం వ్యక్తి గెలిస్తేనే మనకు మేలు" ఎవరికి వారే అనే భావన బలంగా ఉంటుంది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, ప్రతిపక్ష పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఒక అగ్నిపరీక్ష లాంటివి. తమ ప్రభుత్వం ఏర్పడినా,పల్లెల్లో పనులు జరగాలంటే,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులే గెలవాలని అధికార పార్టీ భావిస్తుంది.కానీ,ఓటరు మాత్రం చాలా ప్రజాస్వామికంగా ఆలోచిస్తున్నాడు."పార్టీ ఏదయినా,మనకు పని చేసేవాడే కావాలి" అని స్పష్టం చేస్తున్నాడు. ఒకప్పుడు పార్టీ గుర్తుకు ఓటు వేసే ధోరణి తగ్గింది. వ్యక్తిగత పరిచయాలు,అభ్యర్థి సామర్థ్యం,నిజాయితీ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థానిక ఎన్నికలు అంటే కేవలం నాయకులను ఎన్నుకోవడం కాదు.అది గ్రామ అవసరాలను,ఆకాంక్షలను మండల,జిల్లా స్థాయికి తీసుకెళ్లే ఒక వారధిని ఎంచుకోవడం.అందుకే, ప్రతి పల్లెలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ పోటీపై ఓటర్ గుండె చప్పుడు ఆసక్తిగా మారింది.

# ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం






తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... అక్టోబర్ 4..నిజం చెపుతాం న్యూస్..కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం శనివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి కోర్టు నుండి అనపర్తి జడ్పీ బాలుర హైస్కూల్ వరకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞత పూర్వకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఖాకి చొక్కాలు ధరించి, కొంతసేపు తామే ఆటోలు నడిపి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు.అనంతరం అనపర్తి జడ్పీ బాలుర హైస్కూల్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించి కరపత్రాలు విడుదల చేశారు. అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి 1,108 మంది ఆటో డ్రైవర్లుకు 16.62 కోట్ల రూపాయల చెక్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,టీడీపీ యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం వైఫల్యం వల్లరాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి పునరుద్ఘాటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారదర్శకత్వానికి,జవాబుదారీతనానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉర్వి కోసం-ఊరి కోసం పేరుతో సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ వినూత్న కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో..అక్టోబర్ 4..నిజం చెపుతాం న్యూస్..పెదపూడి మండలం సంపర గ్రామంలో సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ (సీ) ఆధ్వర్యంలో 18 మంది టైలర్ల శ్రమదానంతో 2000 కాటన్ సంచులను తయారుచేయించారు. పాలిథిన్ కి వ్యతిరేకంగా "పాలిథిన్ సంచులు వాడొద్దు, కాటన్ సంచిని మాత్రమే వాడండి" అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో పది కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఒక కాటన్ సంచిని అందజేసారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు ప్రజలకు వివరించారు.ఈ ర్యాలీలో పెదపూడి మండలం ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సి.వి.సత్యనారాయణ,గ్రామ ప్రముఖులు అద్దంకి ముక్తేశ్వరరావు,చిన్నారి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి , స్వచ్ఛంద సేవకుడు వైవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులే ఈ కార్యక్రమానికి అంబాసిడర్లు వ్యవహరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా తన కుటుంబంలో మార్పు తీసుకురావాలని ఆయన కోరారు.అనంతరం అద్దంకి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమ స్ఫూర్తితో స్వచ్ఛందంగా పాలిథిన్ వాడకానికి స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ..తమ పాఠశాల నందు స్వచ్ఛందంగా పాలిథిన్ నిషేధిస్తామని, కాటన్ సంచులు మాత్రమే వాడతామని తెలియజేశారు. సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్(సీ) వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డి వెంకటేశ్వర్లు, నారాయణమూర్తి, మెహర్ బాబు, కుమార్, మౌళి, సుధాకర్ మరియు బుల్లిశ్వర స్వామి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రజలకు అండగా ఉంటుంది



## - ఏఎస్పి.. విక్రాంత్ కుమార్ సింగ్..



`చర్ల అక్టోబర్ 4 (నిజం చెపుతాం) జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటుందని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారుజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శనివారం శనివారం మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం,బత్తినవల్లి రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ వాగులను దాటుకుంటూ గ్రామాలను సందర్శించారు. ఆయన వెంట సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ కమాండర్ సెబాస్టియన్, సీఐ రాజు వర్మ పాల్గొన్నారు మావోయిస్ట్ ప్రభావిత మూడు గ్రామాల్లోని 120 కుటుంబాలకు నెస్టిల్ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందజేచారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నేస్టిల్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి. కేశవ్. సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు ద్వారా ప్రోత్సాహం కల్పిస్తాం

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**
**గుంటూరు జిల్లాలో జరిగిన లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన అవసరాన్ని వివరించిన మంత్రి దుర్గేష్**
**లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన మంత్రి కందుల దుర్గేష్**



గుంటూరు (నిజం చెపుతాం) లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని టూరిజం ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు చేసి లెదర్ ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. శనివారం గుంటూరు జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ పొందిన యువతకు మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక పరిపుష్టిని అందించి దోహదపడాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పాదరక్షలు తయారు చేసే ప్రత్యేక సంస్థగా విరాజిల్లుతున్న లిడ్ క్యాప్ ద్వారా లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం చర్మకారులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీకి మల్టీ నేషన్ కంపెనీలతో పోటీ పడే సత్తా ఉందన్నారు. ఆ సంస్థకు గత వైభవాన్ని తిరిగి తెచ్చే విధంగా లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు చేస్తున్న కృషిని అభినందించారు. ఎంతో మందికి లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ అందించి జీవితంలో స్థిరపడేందుకు దోహదపడిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లెదర్ ఇండస్ట్రీలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లిడ్ క్యాప్ కి సరైన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో మాదిగ యువతకు సపోర్ట్ గా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెదర్ ఇండస్ట్రీని అభివృద్ధి చేసి సంబంధిత ఇండస్ట్రీపై ఆధారపడిన యువతకు సముచిత స్థానం కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. లిడ్ క్యాప్ సంస్థకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సిబిఎన్ రక్షా కేంద్రాలను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా స్థానిక ఎమ్మెల్యేలు మాధవి, నజీర్ అహ్మద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ ఎండీ, ప్రసన్న వెంకటేష్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం కూటమి ప్రభుత్వం తలపెట్టిన మరో సంక్షేమపథకం.

## - రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్ పాడేరు ఇంచార్జ్ డా.. వంపూరు గంగులయ్య

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల రిపోర్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు న్యూస్ అక్టోబర్ 4. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్న పథకంలో భాగంగా ఈ రోజు కూటమి నాయకులు, ఆటో యునియన్ సంఘాల నాయకులు డ్రైవర్లు తో గిరిజన సంక్షేమ మరియు మాతాశిశు సంరక్షణ మంత్రి శ్రీమతి శ్రీ గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది.పాడేరులో, ఆటో డ్రైవర్లు,కూటమి నాయకులతో భారీఎత్తున ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.పాడేరు జనసేన పార్టీ నుంచి రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్, పాడేరు ఇంచార్జ్ డా.. గంగులయ్య ఈ కార్యక్రమానికి హాజరై వాహన మిత్ర లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 435.35 కోట్ల రూపాయలతో సుమారు 2,90,234 మంది ఆటో రిక్షా, మాక్సి క్యాబ్,మోటర్ క్యాబ్ డ్రైవర్లు ఖాతా లో ఒక్కొక్కరికి 15000 రూపాయలు కూటమి ప్రభుత్వం జమచేయనుందనీ మన గిరిజన ప్రాంతాల్లో కూడా ఈ పథకానికి లబ్ధిదారులు గా ఉన్న మన సోదరులు ఉన్నారని వారు ఈ పథకానికి తమ పూర్తిస్థాయి అర్హతలతో లబ్దిపొందేల వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తెదేపా పార్టీ ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ తిరుమణి శ్రీపూజ జఆటో డ్రైవర్లు బీజేపీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమం







కాకినాడ, అక్టోబర్ 4 (నిజం ప్రతినిధి):రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వివిధ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనవి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగురి నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు లాంఛనంగా ప్రారంభించిన ఆటో రిక్షా,మ్యాక్సీ క్యాబ్,మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయి కార్యక్రమం ఏలేశ్వరంలో దత్త నగర్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పురపాలక శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎమ్మెల్సీ పెరాబత్తులు రాజశేఖరం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జెడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. తొలత మంత్రి నారాయణ, ఎంపీ సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే సత్యప్రభ..ఏలేశ్వరం లింగవరపు కాలనీ నుంచి స్వయంగా ఆటోను నడుపుతు ఏలేశ్వరం దేవి చౌక్ మీదుగా ఆటోలతో ర్యాలిగా దత్త నగర్ లో ఏర్పాటు చేసిన సభ వేదికకు చేరుకున్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నారన్నారు. ఇటీవల సూపర్ సిక్స్ లో ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకానికి సంబంధించి ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, వారిని కూడా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆటోడ్రైవర్ల సేవలో పథకానికి ఎన్డీఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అవకతవకల వల్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై రూ.10 లక్షల కోట్లు అప్పు భారం పడిందన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్నాడు ఆటో డ్రైవర్ల సేవలో పథకం లబ్ధిదారులను కుల, మత, రాజకీయ బేధాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద కాకినాడ జిల్లాలో 12,966 మంది లబ్ధిదారులకు రూ.19.44 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. ఈ సోమ్మును అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హత ఉండి బ్యాంకులో సొమ్ము సొమ్ము జమకానీ ఆటో డ్రైవర్లులు ఆందోళన చెందవద్దని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ది చేకుర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. చిన్న చిన్న కుటుంబాలతో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు అందరికీ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలలో రోడ్లు నిర్మాణం చేపట్టక ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ఎంతమంది ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లు పనులు చేపట్టామన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ పాసింజర్లకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని ఆయన సూచించారు. సంక్షేమ పథకాలు కొంతమందికి మాత్రమే దక్కుతాయని..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు చేకూరుతుందన్నారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ తెలిపారు.

ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రతీ ఏడాది అందిస్తున్నది ఆర్థిక సహాయం మాత్రమే కాదని వారి కుటుంబాలకు కల్పిస్తున్న ఆసరా అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 1,561 మంది ఆటో డ్రైవర్లకు రూ. 2.34 కోట్లు లబ్ధిచే కోరుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రం పైన ఆర్థికంగా భారం పడుతున్నప్పటికీ కార్మికుల పక్షాన నిలువబడి మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధిని చాటారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏలేశ్వరం ఏకైక మున్సిపాలిటీ అని ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి నారాయణను ఆమె కోరారు. ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు జడ్డంగి అన్నవరం రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు.. ఆటో డ్రైవర్ల యూనియన్ల కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, డీటీసీ కె.శ్రీధర్, ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి, టీడీపీ అధికార ప్రతినిధి సిరిసిల్ల రాజేష్, ఇతర ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.